## ఉగాది పచ్చడి వితరణ



అల్లాపూర్ : విశ్వావసు నామ ఉగాదిని పురస్కరించుకొని కూకట్‌పల్లి హిందూ వాహిని ఆధ్వర్యంలో వివేకానంద నగర్ ప్రధానకూడలి వద్ద శ్రీనివాస్ రెడ్డి ఉగాది పచ్చడి వితరణ చేశారు. కార్యకర్తలు అభిషేక్, కృష్ణ, కుమారస్వామి, వెంకటరామిరెడ్డి, సంతోష్, మురళీమోహన్, జితేందర్, శశి, ఆనంద్, నరసింహ, శివ, శ్రీశైలం, సర్వేశ్ పాల్గొన్నారు.



అల్లాపూర్ : తెలుగు సంవత్సరాది సందర్భంగా రామారావు నగర్ లో శ్రీ వినాయక, శివ పార్వతి, హనుమాన్, నాగదేవత, నవగ్రహ ఆలయం కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సంజీవ, ఎ.రాజాచారి, సత్యనారాయణ, డి.రాము, జి.కిష్టయ్య, వి. రగుపాటి, ఎ.నర్సింగరావు, బొందయ్య, సతీశ్‌రెడ్డి, సాయిలు, రామకృష్ణ పాల్గొన్నారు

## ఫ్లెక్సీ చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

కుత్బుల్లాపూర్ : ఛత్రపతి శివాజీ సేవ అసోసియేషన్ పేరిట వెలిసిన ఫ్లెక్సీని చింపివేసిన గుర్తు తెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అసోసియేషన్ తరపున సురేశ్ ఈర్ల ఆదివారం పేట్ బషీరాబాద్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఆయన మాట్లాడుతూ.. కొంపల్లి జయభేరిలో ఇటీవల ఛత్రపతి శివాజీ సేవ అసోసియేషన్ పేరిట సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు మాజీ కౌన్సిలర్ జీవన్ రెడ్డికి సంబంధించిన ఫొటోలను తగలబెట్టడంపై అసోసియేషన్ ప్రతినిధులం ప్రతిఘటిస్తున్నామని, ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ‘విశ్వావసు’ నామ ఉగాది వేడుకలు



కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ సతీశ్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యే వివేకానందను శాలువాతో సన్మానిస్తున్న మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి

దుండిగల్, మార్చి 30 : విశ్వావసు నామ ఉగాది సందర్భంగా బీఆర్ఎస్ విప్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ.వివేకానందను ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ ( భౌరంపేట్ ) మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను శ్రీనివాసరెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్ పోలీస్ శ్రీకాంత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సోమేశ్‌యాదవ్, అర్వ సాయికిరణ్, అబ్దుల్ రహమాన్ పాల్గొన్నారు.

బాలానగర్ : కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఉగాది సందర్భంగా ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదిన సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని భరత్ నగర్ హరిహర క్షేత్రంలో కార్పొరేటర్ సతీశ్‌గౌడ్ పూజలు చేసి, తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

### ఓల్డ్ బోయిన్‌పల్లిలో ..

ఉగాది సందర్భంగా ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ డివిజన్ బీఆర్ఎస్ కార్యాలయం, గణపతి ఆలయాల్లో పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ డివిజన్ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్య జంగయ్య, ఇర్ఫాన్, హరినాథ్, నర్సింగ్ రావు, పిట్ల రాజు ముదిరాజ్, మట్టి శీను, రాజు గౌడ్, బుర్రి యాదగిరి పాల్గొన్నారు.

### కూకట్‌పల్లిలో ఉగాది వేడుకలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఉగాది సందర్భంగా కాలనీలు బస్తీలలోని ప్రతి ఇంటిలో, పలు అపార్ట్‌మెంట్లలో గేటెడ్ కమ్యూనిటీ కాలనీల్లో వేడుకలు సందడిగా సాగాయి. ఆలయాల్లో సాయంత్రం పంచాంగ శ్రవణం చేశారు. ఆయా ఆలయాలలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, పగడాల శిరీషబాబురావు, జూపల్లి సత్యనారాయణ పూజలు చేశారు. కూకట్‌పల్లి రామాలయంలో.. కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్ లోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు మందాడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ పూజలు చేశారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాతూరి గోపి రాజేశ్ రాయ్ పాల్గొన్నారు.



ఓల్డ్ బోయిన్‌పల్లి బీఆర్ఎస్ కార్యాలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ నరసింహా యాదవ్



## శిల్పారామంలో ఉగాది ఉత్సవాలు

కొండాపూర్ : విశ్వావసు "ఉగాది" పర్వదినాన్ని పురస్కరించుకొని మాదాపూర్‌లోని శిల్పారామంలో ఉగాది వసంతోత్సవాలను నిర్వహించారు. సంపాదకులు, జ్యోతిష్కులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ హాజరై పంచాంగ పఠనం చేశారు. శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జీ కిషన్ రావు కమలాకర శర్మను సన్మానించారు. సంస్కృతిక ప్రదర్శనలో భాగంగా అపర్ణ ధూళిపాళ్ల శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి ప్రదర్శన అలరించింది. ఆరుషి, శ్రీనిక, యామిని, సురభి, అనన్య, నిత్యశ్రీ, శ్రీకృతి ప్రదర్శించి మెప్పించారు.



శేరిలింగంపల్లి : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని గోపన్‌పల్లిలోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఉత్సవాలు నిర్వహించారు. ఆదివారం పూజలు, మహాభిషేకంతో ప్రారంభించి స్వామి వారిని పట్టు వస్త్రాలు, ఆభరణాలతో ఊరేగించారు. గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



## ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం



నూతనంగా నిర్మించిన మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కె.పి వివేకానంద్, మాజీ కార్పొరేటర్, ఆలయ కమిటీ సభ్యులు , బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

కుత్బుల్లాపూర్ : విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకల్లో భాగంగా ఆదివారం 131 – కుత్బుల్లాపూర్ డివిజన్ బాల్‌రెడ్డి నగర్‌లోని శ్రీ మారుతి సాయి ఉమా సంగమేశ్వర ఆలయంలో నిర్మించిన కళ్యాణ మండపాన్ని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, మాజీ కార్పొరేటర్ కె.ఎం.గౌరీశ్ తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐకమత్యంతో అభివృద్ధి సాధ్యమని భావించి కాలనీవాసులు కల్యాణ మండప నిర్మాణానికి సాయం చేయడం శుభ పరిణామమన్నారు. ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వేంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు పప్పిరెడ్డి సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, రమేశ్, సత్యనారాయణ, అజయ్, శ్రీనివాస్, శ్రీశైలం యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గసభ్యులు సుధాకర్ రెడ్డి, జేబీ శర్మ, వెంకటేశ్వరరావు, వెంకటయ్య, నారాయణరావు, మోహన్‌రావు, అప్పలనాయుడు, రోహిత్ రెడ్డి, దుర్గారెడ్డి, కృష్ణమూర్తి, భగీరథ రెడ్డి, నమోనారాయణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆదర్శవంతంగా రామాలయం అభివృద్ధి



గరుత్మంతుడు ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు, ఆలయ కమిటీ సభ్యులు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 30 : కూకట్‌పల్లిలో 400 ఏండ్ల చరిత్ర కలిగిన రామాలయాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దడం జరిగిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో గరుత్మంతుడు, ఆంజనేయ స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే కృష్ణారావు, ఆలయ కమిటీ సభ్యులకు రాజేశ్‌కుమార్ రెడ్డి నిర్మాణ పనుల కోసం రూ. లక్ష విరాలాన్ని అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూకట్‌పల్లి రామాలయంతో పాటు పురాతన చరిత్ర కలిగిన ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే కృష్ణారావును ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజాదేవి, పండల సతీశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పగడాల బాబురావు, మాధవరం రంగారావు, ఆలయ కమిటీ చైర్మన్ తులసిరావు, కూకట్‌పల్లి శివాలయం మాజీ చైర్మన్ నాయినేని సూర్యారావు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




దుండిగల్ : ఉగాది సందర్భంగా హోమం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## నూతన సంవత్సరం శుభ ఫలితాలివ్వాలి




మియాపూర్, మార్చి 30 : విశ్వావసు నామ నూతన సంవత్సరాన్ని పుస్కరించుకొని మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీల గార్డెన్స్ ప్రతినిధులు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ను ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు కార్పొరేటర్‌కు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలుగు నూతన సంవత్సరం డివిజన్ ప్రజలందరికీ శుభ ఫలితాలను అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీల గార్డెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## పంచాంగం ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్ : ఉగాది తెలుగు నూతన సంవత్సర పంచాంగం వాసుదేవ పీఠం వారి పంచాంగ ఆవిష్కరణ కుత్బుల్లాపూర్ వెంకటేశ్వర నగర్ సత్ జ్ఞాన్ హైస్కూల్లో సత్ జ్ఞాన్ హైస్కూల్ కరెస్పాండెంట్ తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు పాఠశాలల రాష్ట్ర ఉపాధ్యక్షులు లయన్ చింతల మల్లేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్య తిరుమల వెంకటశేషాద్రి, తిరుమల శ్రీధరాచార్యులు, మంగవెల్లి పాండురంగాచార్యులు, దరూరి గిరిధరాచార్యులు పాల్గొన్నారు.



బాలానగర్ :భారత్ నగర్ హరిహర క్షేత్రంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ సతీశ్ గౌడ్

# రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలి

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 20: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ముస్లింలకు ఎమ్మెల్యే కృష్ణారావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజులపాటు కఠిక ఉపవాస దీక్షలతో ప్రార్థన చేసిన ముస్లింలు. పండుగను ఘనంగా జరుపుకోవాలన్నారు. అల్లా దయతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

కుత్బుల్లాపూర్ : రంజాన్‌ను పురస్కరించుకొని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆదివారం ప్రకటనలో తెలిపారు.



ఎమ్మెల్యే కృష్ణారావు

ఎమ్మెల్యే మాట్లాడుతూ..త్యాగం, ఉపవాసం, సహనం, దయ, సేవాభావంనకు ప్రతీక రంజాన్ అన్నారు. మత సామరస్యాన్ని ప్రోత్సహిస్తూ శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత సందేశాన్ని విస్తరించాలి. నెల పాటు ఉపవాసం పాటిస్తూ భగవంతుని సంకల్పాన్ని పాటించడం, ఇతరుల కష్టాలను అర్థం చేసుకోవడం, పేదవారిని ఆదుకోవడం వంటి ఆధ్యాత్మిక స్ఫూర్తినిమానవాళికి తెలియజేస్తూ మానవతా విలువలను ప్రతిబింబించే పవిత్రమైన రంజాన్ సందర్భంగా ఈద్ – ఉల్ – ఫితర్ (రమజాన్) శుభాకాంక్షలు తెలియజేశారు.

## ‘మనం సైతం’ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మణికొండ : ‘కాదంబరి ఫౌండేషన్ – మనం సైతం’ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని చిత్రపురి కాలనీ ఎల్ఐజీ ప్రాంగణంలో రెనోవా హాస్పిటల్ విద్యానగర్ వారి సహకారంతో ‘కాదంబరి ఫౌండేషన్–మనంసైతం’ సంస్థ వ్యవస్థాపకులు కాదంబరి కిరణ్ నిర్వహించిన వైద్య శిబిరంలో వందలాది మంది పాల్గొని, వైద్య సేవలను పొందారు. కంటి, దంత, బీపీ, హార్ట్, వెయిట్, బీఎంఐ, క్యాన్సర్, హోమియో, బీఎండీ వివిధ రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాదంబరి ఫౌండేషన్–మనంసైతం సంస్థ నిర్వాహకులు కాదంబరి కిరణ్ మాట్లాడుతూ.. ఆరోగ్యమే మహాభాగ్యం.. ఎవరికైనా మంచి ఆరోగ్యానికి మించిన సంపద లేదు. అందుకే ఈ పండగ రోజున ప్రముఖ ఆస్పత్రుల డాక్టర్లతో కలిసి ఈ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,పలువురు నటీనటులు, వివిధ శాఖల సినీ కార్మికులు పాల్గొని ‘మనం సైతం’ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు.

## యువత క్రీడలపై ఆసక్తి చూపాలి



కందుకూరు, మార్చి 30 : యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని మండలంలోని అగర్‌మియాగూడ మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు వడ్డేపల్లి రేవంత్‌రెడ్డి అన్నారు. అగర్‌మియాగూడలో నిర్వహిస్తున్న ఏపీఎల్ క్రికెట్ లీగ్ సీజన్–8 ముగింపు సందర్భంగా ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. విన్నర్‌గా నిలిచిన దన్నారం తరుణ్‌రెడ్డి జట్టుకు రూ. 30 వేలతో పాటు ట్రోఫీ అందజేశారు. రన్నర్‌గా నిలిచిన అందె అజయ్ యాదవ్ జట్టుకు రూ.15 వేలతో పాటు ట్రోఫీని లిక్కి జంగారెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. యువకులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమంలో క్రీడలకు సహకరించిన దాతలు గోసుల కొండల్‌రెడ్డి, మున్నా, అందె ప్రవీణ్ యాదవ్, చింతకింది రవీందర్, నీరటి పాండు, ఢిల్లీ దేవేందర్, క్రీడాకారులు ఉన్నారు.

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో..




శేరిలింగంపల్లి, మార్చి 30: గచ్చిబౌలి టర్ రింగ్ రోడ్డు జంక్షన్‌లో శ్రీ సత్యసా యి సేవా సమితి గచ్చిబౌలి ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ , మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ శ్రీ తాడిబోయిన రామస్వామియాదవ్, డాక్టర్స్ బీసీ రామన్న ప్రారంభించారు. కార్యక్రమంలో సత్య సాయిసేవా సమితి సభ్యులు డాక్టర్ బి.సి. రామన్న, రాహుల్, డి.వి. కృష్ణారా వు, పీవీ సుబ్బారావు, ప్రదీప్, వినయ్, శశికిరణ్, రామ్మోహన్‌రావు, ఉషారాణి, నీలిమ, కృష్ణకుమార్, వెంకట్రావు, దా మోదర్ రెడ్డి, సత్య ప్రకాశ్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




మియాపూర్ ,మార్చి 30: క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషా ముళ్ళపూడి కమాన్ వద్ద చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. వేసవిలో పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు ప్రతి ఏడాది చలివేంద్రం ఏర్పాటు చేసి సేవలను అందిస్తున్నట్లు క్షత్రియ యూత్ ఫెడరేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు క్షత్రియ యూత్ ఫెడరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 30 : కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో ఆదివారం కూరగాయల ధరలు (కేజీ–రూపాయలు) కింది విధంగా ఉన్నాయి.టమాట 11, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 45, బజ్జి మిర్చి 23, కాకరకాయ 35, బీరకాయ 35, క్యాబేజి10, ఫ్రెంచ్ బీన్స్ 55, క్యారెట్ 18, కాలీఫ్లవర్ 18, దొండ 28, చిక్కుడు 55, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 35, ఆలుగడ్డ 23, కీరా 15, దోసకాయ 18, సొరకాయ 15, పొట్లకాయ (1) 16, కందగడ్డ 65, ఉల్లిపొరక 23, ఉల్లిగడ్డ 24, చింతకాయ –, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 40, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పచ్చి బఠాని 40, పొప్పడికాయ 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 80గా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

### బొడ్రాయి పండుగ నిర్వహణ సమావేశంలో
## ముదిరాజ్‌లకు అవమానం

ఘట్‌కేసర్ : ఘట్‌కేసర్ పట్టణంలో నిర్వహించే బొడ్రాయి పండుగ నిర్వహణ సమావేశంలో ముదిరాజ్‌లను పిలువకుండా అవమానపరిచినట్లు ఆ సంఘం అధ్యక్షుడు బర్ల కిష్టయ్య ఆరోపించారు. పట్టణ ముదిరాజ్ సంఘం సమావేశం శనివారం రాత్రి జరిగింది. 27న ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బొడ్రాయి పండుగ నిర్వహణపై అన్ని కుల సంఘాలు, గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారని ఆ సమావేశానికి పట్టణ ముదిరాజ్ కులస్తులను ఆహ్వానించకుండా అవమాన పరిచారని ఆరోపించారు. పట్టణంలోని అన్ని కుల సంఘాలను ఆహ్వానించి ముదిరాజ్‌లను పక్కన పెట్టడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. మళ్లీ సమావేశం నిర్వహించి ముదిరాజ్‌లను ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీశైలం సభ్యులు బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, ఆంజనేయులు ముదిరాజ్, చంద్రశేఖర్ ముదిరాజ్, నరేశ్ ముదిరాజ్ పాల్గొన్నారు.

### హైకోర్టు బార్ అసోసియేషన్
## సంయుక్త కార్యదర్శి గా అనిరుధ్

**రామంతపూర్, మార్చి 30 :** రాష్ట్ర హైకోర్టు బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా రామంతాపూర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది నెల్లికొండ అనిరుధ్ ఎన్నికయ్యారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లో తన సమీప అభ్యర్థి పసుపులేటి రాధికపై 255 ఓట్ల అధిక్యతను ఆయన సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు.



బోడుప్పల్: ఉగాది పండుగ సందర్భంగా సర్వమంగళ దాయనిగా భక్తులకు దర్శనమిస్తున్న మాతా నిమిషాంబిక అమ్మవారు

**PUBLIC NOTICE**

It is here by informed that my clients **Smt Bemilge Pravalika W/o B.Tarun Kumar Reddy & Mr Bemilge Tarunkumar Reddy,** R/o Villa No. 92, Ashoka La Mansion, Doolapally Village, Medchal-Malkajgiri Dist are the owners and possessors of Plot No.21 admeasuring 150 Sq.Yds & Plot No. 22 admeasuring 150 Sq.Yds & Plot No. 23 part admeasuring 50 Sq.Yds totally 350 Sq.Yds in Sy.Nos 118/UU & 122/AA, situated at Doolapally Village, Dundigal - Gandimaisamma Mandal, Medchal-Malkajgiri Dist having purchased the same vide Registered Sale Deed bearing No. 3447 of 2024 dated 16.03.2024 from Smt Konduri Archana and the same was registered with Medchal (RO). It is further informed that my clients have lost their original **Link document bearing Registered Sale Deed No. 4570 of 1994 dated 07.07.1994** executed in favour of Smt Varikooti Sujatha by Mrs Dodla laxmamma & 4 others rep by their General Power of Attorney holder Mr P.Seetarama Raju. Now my client is calling objections, claims, right, lien, or title if any over the said property through this public notice.

Further it is informed that, any person finding the above mentioned documents may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone. If any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within **07 days** from the date of publication of this notice with relevant documents in support of their claim, As otherwise my client will proceed, treating no claims whatsoever in nature over the said property.

Sd/- **K.RAM RATAN REDDY**
Advocate
#A 4/B, Ground Floor, Vikrampuri Colony, Secundrabad-500 009. Telangana.
**Cell: 9390399911 & 9393099911**